26న ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ధర్నా

కలెక్టరేట్ వద్దకు రావాలని సిఐటియు రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-పలమనేరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు సిఐటియు రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు తెలిపారు. కార్మిక, కర్షక వర్గాలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. పలమ నేరు సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నాయ కులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 26న నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి విధానాల్లో మార్పు లేదని అన్నారు. కుక్కతోక వంకరని మరోసారి మోడీ ప్రభుత్వం రుజువు చేసుకుందని విమర్శించారు. ఎన్‌డీఏలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదే విధానాలను అమలుచేస్తున్నాయని అన్నారు. సర్వ సంపదలు సృష్టించేది కార్మికవర్గం, ప్రజలకు తిండిపెట్టేది రైతాంగం. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గత 10ఏళ్ళలో కేంద్ర బిజెపి కార్పొరేట్లకు రూ.19.28లక్షల కోట్లు రుణమాఫీ, పన్నురాయితీ, ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందని అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌తో సహా భారీపరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని కారుచౌకగా కార్పొరేట్లకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బిజెపి అమలుచేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 500 ప్రైవేటు కంపెనీలకు యాజమాన్యం ఇవ్వవల్సిన జీతాలు కేంద్ర ప్రభుత్వమే ఇంటర్న్ షిప్ పేరుతో కార్మి కుడికి నెలకు రూ.5వేలు ప్రోత్సాహాలను అమలుచే స్తున్నదన్నారు. కార్మిక, కర్షకుల ప్రధాన సమస్యలపై 26న చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్త, మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, మండల కార్యదర్శి మాల పుష్ప, గాయత్రి, మంగమ్మ, సుజాత పాల్గొన్నారు.

కిశోర బాలికలలో మానసిక ఒత్తిడిని తగ్గించాలి

ఐసిడిఎస్ పీడీ హైమావతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ హైమావతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కిశోర బాలికలు శారీరకంగా మానసికంగా సమస్యలు ఎదుర్కొంటారని, సరియైన అవగాహన అవసరమని ఐసిడిఎస్ పీడీ హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో కిశోరి వికాసం జిల్లా స్థాయి కార్యక్రమం సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిఎంహెచ్‌వో ప్రభావతీ దేవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్, ఉమెన్ సేఫ్టీ ఎస్ఐ నాగ సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడీ మాట్లాడుతూ 11-18సం.ల వయసు మధ్యలో ఉన్న కిశోర బాలికలకు శారీరకంగా మార్పులు సంభవిస్తాయని, ఋతుక్రమం ప్రారంభం కావడం, శారీరకంగా వచ్చే మార్పులపై అవగాహన లేకపోవడంతో మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుందన్నారు. బాలికలు సమస్యలను తల్లిదండ్రులకు వ్యక్తపరచడానికి సంకోచిస్తారన్నారు. కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికలకు శారీరకంగా సంభవించే మార్పులు, సమాజంలో మెలగాల్సిన తీరుతెన్నులను అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యంగా పౌష్టికాహారం, సమతుల ఆహారం ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సిబ్బంది మండల పరిధిలో గల అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలకు శిక్షణ అందించి మండలాలలో గల కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డిఎంహెచ్‌వో మాట్లాడుతూ కిశోర బాలికలకు ఆరోగ్య సంరక్షణ చాలా అవసరమని, భవిష్యత్ తరాలకు జన్మనిచ్చే తల్లిగా ఆరోగ్యం కాపాడుకోవడం అవసరమన్నారు. మన దేశంలో పౌష్టికాహార లోపంతో దాదాపు 50శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. పౌష్టికాహారం తీసుకోవలసిన ఆవశ్యకతను వివరించి రక్తహీనత నుంచి కాపాడాలన్నారు. ఋతుక్రమం సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత శుభ్రతపై తల్లి, ఉపాధ్యాయురాలు అవగాహన కల్పించాలన్నారు.

పుంగనూరు అభివృద్ధికి ఫైవ్ మాన్ కమిటీ



ప్రజాశక్తి-పుంగనూరు: పుంగునూరు పట్టణ అభివృద్ధికి టీడీపీ ఆధ్వర్యంలో ఫైవ్ మాన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు అ పార్టీ నాయకుడు సయ్యద్ సుహేల్ బాషా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీని చల్లా రామచంద్ర రెడ్డి ఆయన స్వగృహంలో ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సివి రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ దేశాధి ప్రకాష్, 8వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణం రాజు, సయ్యద్ సుహేల్ బాషాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఫైవ్ మాన్ కమిటీని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పుంగనూరు పట్టణంలో టీడీపీ అభివృద్ధికి, అలాగే పట్టణ అభివృద్ధికి పార్టీ సహకారంతో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ అధ్యక్షుడు మాధవరెడ్డి, పోలీస్ గిరి, ప్రముఖ న్యాయవాది వెంకటముని, సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు బాలాజీ థియేటర్ సమీపంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

అమ్మో ప్లాస్టిక్ భూతం

ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. వాటి వినియోగం ప్రజలను రోగాల భారిన పడేస్తోంది. ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారుల నిర్లక్ష్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు. 120మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న కవర్లు వాడటంతో జరిగే అనర్థాలపై అవగాహన కరువైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు మొత్తుకుంటున్నా వినియోగదారులు ప్రజలు పట్టించుకున్న పాపాన పోలేదు. పాలీన్ కవర్లపై ప్రజల్లో అవగాహన లోపించడం, దానిని వినియోగిస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో తెలిపేవారు చిత్తూరు జిల్లాలో కానరావడం లేదు.

- ప్రజాశక్తి-పుంగనూరు

- నిబంధనలకు నీళ్లు.. అవగాహనుంటే మేలు
- జిల్లాలో కుప్పలుతెప్పలుగా ప్లాస్టిక్
- పుంగనూరు మున్సిపాలిటీలో అత్యధికం
- నామ మాత్రపు తనిఖీలతో మమ అనిపిస్తున్న అధికారులు
- నియంత్రణ కరువై విచ్చలవిడిగా వినియోగం
- ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లే..
- ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయని అధికారులు

పర్యావరణ కాలుష్యం ప్రాణాంతక వ్యాధులకు కారకమవుతున్నా ప్లాస్టిక్ వినియోగం వాడకం ఏ మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా అవసరాలను తీర్చుకోవాలని, ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ భూతంతో రాబోయే రోజుల్లో పర్యావరణం మరింత దెబ్బతింటుందని పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావులు చేస్తున్న హెచ్చరికలను ప్రజలు పట్టించుకోవడం లేదు.

ప్రభుత్వ ఉత్తర్వులు ఇలా..

మొన్నటి వరకు 40మైక్రాన్లలోపు ప్లాస్టిక్‌ను నిషేధించిన ప్రభుత్వం గత డిసెంబర్ నుంచి 120మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు, ఇతరత్రా వస్తువులను మాత్రమే వినియోగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్‌ను 100శాతం నిషేధించాలని ఆదేశించడంతో కొన్ని రోజులు ప్లాస్టిక్ వినియోగం తగ్గింది. తర్వాత పరిస్థితి ఎప్పటిలాగే మారింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్లాస్టిక్ నిషేధాన్ని ఒక అంశంగా చేర్చి వాటిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్న పట్టణాలు, నగరాలకు రేటింగ్ ఇస్తూ ప్రభుత్వాలు ప్రోత్సహిస్తోంది. స్థానిక సంస్థలు ప్రజలకు ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించడం లేదు.

నామ మాత్రంగానే జరిమానాలు..

ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలు చేసినప్పుడు కొద్దోగొప్పో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని కొద్దిపాటి జరిమానాతో వదిలి వేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ కవర్లను విక్రయించే హోల్‌సేల్, రిటేల్ వ్యాపారులు ఎటువంటి భయం లేకుండా వారి వ్యాపార కలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా హోల్‌సేల్ దుకాణాలు, కొన్ని రిటేల్ దుకాణాలపై దాడులు చేసి నామమాత్ర జరిమానాలు అధికారులు వేస్తున్నారు.

పుంగనూరులో విచ్చలవిడిగా వాడకం..

పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో చిల్లర దుకాణాలు, హోటల్స్, చికెన్, మటన్ షాపులు, టిఫిన్ స్టాల్, టీ స్టాల్ ప్లాస్టిక్‌ను అధికంగా వాడుతుంటారు. మున్సిపాలిటీతో పాటు, మండల కేంద్రాలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో వున్నా, అడపాదడపా చేస్తున్న దాడులతో అమలువుతుండగా మిగిలిన పట్టణాలు, గ్రామాల్లో కనిపించడం లేదు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్సు ప్లాస్టిక్ దుకాణాల వ్యాపారులు ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తుంటే అనుమతి లేని దుకాణాలకూడా అంతకు రెట్టింపుగానే ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ దుకాణాల ద్వారా విక్రయిస్తున్న ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రోజుకు టన్నులకుపైగానే ఉంటుందని చెబుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, దీనికి పూర్తిస్థాయి సహకరించాలని వ్యాపారులను కోరిన నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు ఇప్పటికే తమ దుకాణాల్లో నిల్వ ఉన్న ప్లాస్టిక్ అమ్ముకుంటామని, ఆ తర్వాత వాటిని తిరిగి తెప్పించమని, కొంత గడువు కోరారు. గడువు పూర్తయిన తర్వాత కూడ విక్రయిస్తున్నారు.

అవగాహన కల్పించకుంటే అనర్థాలే..

ప్లాస్టిక్ వినియోగంతో మనుషులకే కాకుండా జంతువులకు, పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతున్నందున ప్రజలపై ప్లాస్టిక్ అనరాథలపై అవగాహన కల్పించాలని మేధా వులు, పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. నిషే ధిత ప్లాస్టిక్‌పై మరింత కఠినంగా వ్యవహరించాలని, నిరంతరం దాడులు నిర్వహించి చట్టప రంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

అనర్థాలకు దారితీస్తున్న వినియోగం

ప్రజలు ఎడాపెడా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై పడేస్తుండడంతో ఆవులు వాటిని ఆహారంగా తీసుకుని మృత్యువాత పడుతున్న సంఘటనలు ఆందోళనను కలిగిస్తున్నాయి. ప్రజలు ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు, పండ్లు, ఇతర ఆహారపదార్థాలతో రోడ్లపై పడేస్తుండడంతో పశుగ్రాసం దొరకని స్థితిలో పశువులు ఆ ప్లాస్టిక్ కవర్లను తింటున్నాయి. ఈ ప్లాస్టిక్ కడుపులోకి వెళ్లిన తరువాత విషంగా మారి శరీరమంతటా వ్యాపించి అపస్మారకస్థితిలోకి వెళ్లి వారం పది రోజుల్లో మరణిస్తున్నాయి. ఆవుల కడపులోకి చేరిన ప్లాస్టిక్ అరగకుండా కంతిలా మారి క్రమక్రమంగా శరీరమంతా విషమయమై మృత్యువాత పడుతున్నట్లు పశువైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా గోమాతను రక్షించుకోవడానికి ప్లాస్టిక్‌పై ఉద్యమం ప్రకటించాలని జంతుప్రేమికులు కోరుతున్నారు.

'చెరువును కాపాడండి'



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అగరంపల్లి చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కాణిపాకం చెరువు సాగునీటి సహకార సంఘం చైర్మన్ చరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం పంచాయతీ పరిధిలో 14ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీకి అప్పజెప్పడం జరిగిందని అయితే కబ్జాదారులు తమ భూమి అనుకుని ఉన్న భూమిని యథేచ్ఛగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కలెక్టర కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌కు అలాగే జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ ఐరాల మండల తహాశీల్దార్ మహేష్‌కు వెంటనే ఆక్రమణల తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ మేరకు ఐరాల మండల తహాశీల్దార్ మహేష్‌కుమార్ తన సిబ్బందితో కాణిపాకం పంచాయితీ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశించారు. కార్యక్రమంలో కాణిపాకం ఆయకట్టు దారులు ప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పట్టాభి రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, రాజేంద్రారెడ్డి, జయచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ గోపీనాథ్, గ్రామస్తులు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీపీవోగా సుధాకర్ రావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా పంచాయతీ అధికారిగా సుధాకర్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

వెదురుకుప్పం: మండల ఎంపీడీవోగా గతంలో పనిచేసి ఉద్యోగోన్నతిపై చిత్తూరు డీపీవోగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రావును మండల వాసులు అభినందించారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీపీవో సుధాకర్ రావు

అధైర్యపడకండి.. మేమున్నాం..

- కార్యకర్తలకు భూమన భరోసా



ప్రజాశక్తి-గంగవరం: వైసీపీ కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడకూడదని.. మేమున్నామంటూ వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. గంగవరం మండల పరిధిలోని వెంకటసాయి కళ్యాణ మండపంలో శుక్రవారం వైసీపీ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి హాజరైయ్యారు. పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ తనను ఓడించడానికి అంగ బలం, ఆర్థిక బలంతో సర్వశక్తులు ఒడ్డారని, అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన తనపై తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించి అబద్ధాలతో అధికారం చేపట్టారని తెలిపారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదని, ఎంత వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఉధ్యమ స్ఫూర్తితో రాజకీయాలు చేసే భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో తమ పార్టీ బలోపేతమై జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురుతుందన్న బలమైన నమ్మకం తనకుందన్నారు. మోసంతో వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదని, 2027లో జరిగే జమిలి ఎన్నికలతో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయన్నారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బలమైన నాయకత్వం ఉందని రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్న భూమన సారథ్యంలో కార్యకర్తలు, నాయకులకు మంచి జరుగుతుందని తాను విశ్వసిస్తున్నానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పలమనేరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో చిత్తూరు ప్రజల గళం

- మొదటి సమావేశాలు సంతృప్తిని.. స్ఫూర్తిని ఇచ్చాయి
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మొదటి సారి అసెంబ్లీకి వెళ్లినా.. ఎలాంటి బెరుకు లేకుండా ప్రజా సమస్యలను సూటిగా.. స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శభాష్ అంటూ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటి సారి జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గురజాల జగన్ మోహన్.. నియోజకవర్గ ప్రజల తరపున తన గళాన్ని గట్టిగా వినిపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం శాసనసభ వేదికగా చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున మాట్లాడారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో అవకాశం వచ్చిన ప్రతిసారి నియోజకవర్గ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని స్పష్టంగా.. అంశాల వారీగా మాట్లాడారు. అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్ళేందుకు వీలుగా సీఎం చంద్రబాబుని, సంబంధిత మంత్రులను ప్రత్యేకంగా కలవడం, వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా నిధులు మంజూరుకు ప్రయత్నాలు చేశారు. ఎమ్మెల్యే ప్రయత్నాల ఫలితంగా.. చిత్తూరులో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు, ప్రజల ఆకాంక్షలు నెరవేరే దిశగా అడుగులు పడ్డాయి. చిత్తూరు ఎమ్మెల్యేగా మొదటిసారి శాసనసభ సమావేశాల్లో పాల్గొనడం, సభా వేదికగా చిత్తూరు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఎమ్మెల్యే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఐదేళ్లు చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించుకోవడం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తానన్నారు.

కుయ్.. కుయ్.. కనుమరుగేనా..?

కుయ్ కుయ్ అనే శబ్దం వినిపించదేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆపద వస్తే ఆపద్బాంధవుల్లా వచ్చే 108 సిబ్బందికి కష్టమొచ్చింది. ప్రమాదం, అనారోగ్యమంటే యావత్తు ప్రజలకు ముందుగా గుర్తుకొచ్చేది 108వాహనమే.. రోడ్డుపై గాయాలతో కనిపిస్తే సమాచారం అందిస్తే చాలు కుయ్, కుయ్ మంటు వాహనాలను తీసుకువచ్చే పైలెట్లు, ఈఎంటిలు తమ డిమాండ్లను పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి అధికారులకు వినతులు సమర్పించారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈనెల 25 నుంచి సమ్మె బాట పడతామని చెబుతున్నారు. 108 సేవలు నిలిచిపోతే ఏమి జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- ప్రజాశక్తి-పూతలపట్టు



నిరసన తెలుపుతున్న 108 సిబ్బంది



కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

- సమ్మెకు సిద్ధమవుతున్న 108 సిబ్బంది
- సేవలు నిలిచిపోతే.. ప్రాణాలు అధోగతే!

రోడ్డుపై చిన్న ప్రమాదం జరిగిన.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనారోగ్యం పారిన పడిన ప్రతి ఒక్కరికీ ముందుగా గుర్తుకొచ్చేది 108వాహనమే. చదువు చందులతో పని లేకుండా ప్రమాదం అంటే ఫోన్ చేసేది 108 వాహనానికే. ప్రజల్లో ఇంతగా నాటుకు పోయినా 108 వాహనాల సేవలు ఆగిపోయే ప్రమాదంలోపడింది. ముఖ్యంగా గర్భిణీలను ప్రసవం కోసం, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రుల్లోకి చేర్చడంలో వీరి సేవలు ప్రత్యేకమైనవి. ఈ వాహనాల సేవల కారణంగా కొన్ని మారుమూల గ్రామాల్లోని ప్రజలు ధైర్యంగా ఉన్నారు. 108 వాహనాల సేవల కారణంగా కొన్నిచోట్ల డోలీల భారం కూడా తగ్గింది. ఈ సిబ్బంది సమ్మెలోకి వెళితే మళ్లీ గ్రామాల్లో డోలీలా మోతలు అధికమయ్యే అవకాశం ఉంది. 108 వాహనాల సిబ్బంది సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

జిల్లాలో పరిస్థితి..

చిత్తూరు జిల్లాలో మొత్తం 31మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో 33108 వాహనాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఒక రోజుకు ఒక వాహనం ఐదు మంది నుంచి ఆరు మంది వరకు సేవలందిస్తోంది. ఒక వాహనం ద్వారా నెలకు సుమారు 150 నుంచి 180 మంది వరకు లబ్ధి పొందుతున్నారు. ఇందులో 66 మంది పైలెట్లు.. 66 మంది ఈఎంటిలు పనిచేస్తున్నారు. 33 వాహనాల ద్వారా ఏడాదికి 1800 మంది నుంచి 2160 మంది వరకు సేవలు పొందుతున్నారు. ఈ సేవలన్నీ స్తంభించిపోతాయేమోనని ప్రజల భయం.

108 సిబ్బంది డిమాండ్లు ఇవీ

- టీడీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 49 ద్వారా ప్రతి నెల రుణాలు ఇచ్చే నిధులను గత ప్రభుత్వం రద్దు చేసింది దీనిని పునరుద్ధరించాలి.
- 12గంటల పని విధానం రద్దుచేసి ఎనిమిది గంటల విధానం అమలు చేయాలి.
- 108 నిర్వాహన ప్రైవేటు సంస్థ చేతికి ఇవ్వకుండా ప్రభుత్వమే చేపట్టాలి.
- తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో వెయిటేజ్ ఇవ్వాలి.
- వేతన స్లాబ్‌ని అప్డేట్ చేసి వేతనాలు పెంచాలి గత ప్రభుత్వం నాలుగు ఏళ్లుగా వేతన స్లాబ్ అప్డేట్ చేయలేదు.
- అంతర్ జిల్లాల బదిలీలు, చనిపోయిన సిబ్బందికి రూ.20 లక్షల బీమా కల్పించాలి. ఉద్యోగుల పిఎఫ్ నిధులు ఉద్యోగుల వేతనాల్లో నుంచి తీసుకుంటున్నారు. అలా కాకుండా యాజమాన్య వాటా నుంచి వసూలు చేయాలి.


ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి..



108 వాహనాల నిర్వహణను ప్రభుత్వమే బాధ్యతలు తీసుకోవాలి. ప్రైవేటు సంస్థల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. 108 వాహనాల నిర్వహణకు ప్రభుత్వం రూ.365కోట్లు ప్రభుత్వం కేటాయిస్తోంది. ఈ నిధులను ప్రభుత్వమే వినియోగించాలి. మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఉధృతం చేస్తాం.

- శివకుమార్, జిల్లా అధ్యక్షులు, 108 ఉద్యోగుల సంఘం

ఆలు పెరగని సేవలు అందిస్తున్నాం..



రోగులను అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేర్చి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నాం. రేయింబవళ్ళు తేడా లేకుండా కష్టపడుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి అతివేగంగా ప్రయాణం చేస్తున్నాం. ప్రజాసేవలో తలమూలకలైన 108 సిబ్బందిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.

- చంద్రారెడ్డి, 108 పైలెట్ పూతలపట్టు

బ్రాహ్మణులను నియమించడంపై హర్షం



ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలోని దేవాలయాల పాలకమండలిలో బ్రాహ్మణ సభ్యులను నియమించడం హర్షనీయమని బ్రాహ్మణ సభ్యుడు, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు పీవీ సీతాపతి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో దేవాలయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి దేవాదాయ శాఖ చట్ట సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పేద బ్రాహ్మణుడికి జీవనోపాధి కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. చట్ట సవరణ బిల్లు ఆమోదానికి సహకరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబుకి బ్రాహ్మణ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

నేడు బిఆర్‌డి క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-శాంతిపురం: మండల కేంద్రమైన శాంతిపురంలో బిఆర్‌డి హాస్పిటల్‌ను శనివారం ప్రారంభించనున్నట్లు డాక్టర్ సురేష్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. డయాబెటిస్ ఉన్నవారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శాంతిపురం వ్యవసాయ కార్యాలయం పక్కన ప్రారంభించనున్న నూతన ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా అన్ని రకాల రోగాలకు చికిత్సలు అందిస్తామన్నారు. కుప్పంలోని తమ ఆసుపత్రిలో తరహాలో వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు.

ధనంజయులుకు నివాళి



నివాళులర్పిస్తున్న నారాయణస్వామి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని వివి పురం పంచాయతీ అంకనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ధనంజయులు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మృతదేహానికి పూలమాల చేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వైసీపీ తరపున ఆదుకుంటామని భరోసా కల్పించారు. మాజీ మంత్రి వెంట మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, మంగుంట సర్పంచ్ రూపాశేషాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీల సమగ్రాభివృద్ధికే గ్రామ సభలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని 32 పంచాయితీలలో అభివృద్ధి పనులకు గుర్తించడానికి గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. శుక్రవారం ఆయా పంచాయతీలలో సర్పంచ్‌లు ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. పలు పంచాయతీలలో సర్పంచులు, ప్రజలు కలిసి ఉపాధిహామీ ద్వారా పనులను గుర్తించడం, గ్రామంలో ఏమేమి అభివృద్ధి పనులను చేయాలో వాటిని వివరించారు. గ్రామసభలో తూగుండ్రం సర్పంచ్ బాబు, పంచాయతీ కార్యదర్శి మురళి, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు, ఫీల్డ్ అసిస్టెంట్ కర్ణ, టిడిపి నాయకులు సంపత్ పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి


- వైద్యాధికారి విజయలక్ష్మి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌సిడి-3ఒ సర్వేని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోని ప్రతి ఒక్కరిని వైద్య పరీక్షలు నిర్వహించి పారదర్శకంగా యాప్‌లో నమోదు చేయాలని వైద్యాధికారిని విజయలక్ష్మి కోరారు. ఆమె మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులపై పరీక్షలు జరిపి యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. చిన్నచిన్న జబ్బులకు అప్పటికప్పుడే వైద్యం చేస్తామని, పెద్ద జబ్బులను ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయడం జరుగుతుందని వివరించారు. అయితే సర్వే చేస్తున్న వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎర్రంవారిపల్లెలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శేష కుమార్, ఏఎన్ఎం హిమబిందు, ఆశా కార్యకర్తలు పద్మావతి, లక్ష్మీదేవి, జి లక్ష్మీదేవి, హేమలత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థి ఆఫ్రిద్

ప్రజాశక్తి-చౌడేపల్లి: రాష్ట్ర స్థాయి అండర్ 17 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని మర్రిమాకులపల్లె ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఆఫ్రిద్ ఎంపికైనట్లు హెచ్ఎం నాదముని నాయుడు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గుంతకల్లులో ఈనెల 23 నుంచి 25 తేదీల్లో రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో పీడీ పవన్ కుమార్ పాల్గొన్నారు.



గిరిజన కాలని

దాహాపు ఎక్కిళ్లు!

- గిరిజన కాలనీలో తాగునీటికి అవస్థలు
- మరమ్మతులకు గురైన బోరు మోటారు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గిరిజన కాలనీకి తాగునీటి కష్టాలు ఎదురైయ్యాయి. ఆ గ్రామస్తులంతా గుక్కెడు నీటి కోసం పొలాల బాటపట్టి అవస్థలు పడుతున్నారు. ఊరి బోరు మోటారు మరమ్మతులకు గురి కావడంతో సమస్యల తలెత్తింది. మోటారును బోరు నుంచి తొలగించి మరమ్మతులు చేయకుండా అధికారులు వదిలేశారు. దీంతో గ్రామంలో ఒకటే దాహపు ఎక్కిళ్లతో గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..

నెలలు గడుస్తున్నా.. పట్టించుకోక

వెదురుకుప్పం మండలంలోని ఎర్రగుంట గ్రామంలో ఎస్టీ కాలనీ ఉంది. ఆ గ్రామం పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉండడం గమనార్హం. 17కుటుంబాలు ఆ కాలనీలు నివాసం ఉంటున్నారు. ఊరి బోరు మోటారు మరమ్మతులకు గురి కావడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

నీటి కోసం పొలాల్లో వెంపర్లాట..



మరమ్మతులకు గురైన బోరు మోటారు

ఊరి బోరు మోటారు మరమ్మతులకు గురి కావడంతో ఆ గ్రామస్తులు తాగునీటి కోసం సమీప పంట పొలాల వైపు వెంపర్లాడుతున్నారు. రోజువారి కనీస అవసరాల కోసం ఇబ్బంది పడుతున్న పరిస్థితి. కూతవేటు దూరంలో ఉన్న పంచాయతీ కార్యాలయంలోని అధికారులు రోజూ కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందిని కళ్లెదుటే కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. పేదల నివాసం ఉంటున్న కాలనీలో కనీస సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి తగు చర్యలు చేపట్టి కాలనీ వాసులకు నీటి కష్టాలను తీర్చాలని వేడుకుంటున్నారు.

అధికారులు స్పందించాలి

రోజులు గడుస్తున్నా బోరు మోటారు మరమ్మతులు చేయలేదు. అధికారులు రోజు ఇటువైపు వస్తున్నా పట్టించుకోవడం లేదు. తాగునీటి కోసం పొలాల వైపు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలి.

సమస్యను పరిష్కరిస్తాం..

గిరిజన కాలనీలో నీటి సమస్యపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలిచ్చాం. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తాం.

- పురుషోత్తం, ఈవోపీఆర్‌డీ, వెదురుకుప్పం

గుంతల రోడ్డు.. తప్పని పాట్లు





- ప్రమాదాలను తలపిస్తున్న కల్లూరు రోడ్డు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

ప్రజాశక్తి-సదుం: మండల కేంద్రం నుంచి వెళ్లే కల్లూరు రోడ్డు గుంతలు తేలి ప్రమాదాలను తలపిస్తున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమం తీసుకోకపోవడంతో.. కల్లూరు రోడ్డులో ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని వాహనాలు నడపల్సిందే.. వాహన చోదకులు గుంతలు తప్పించి మరొక గుంతలో పడాల్సిన పరిస్థితి... వర్షం పడిందంటే చాలు.. గుంతలు పడిన రోడ్లో.. రోడ్డు ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన పరిస్థితి.. వర్షం వెలసిన తర్వాత రోడ్లుపై బయటపడిన గుంతలలో బురద నీరు.. మురికి నీరు పారుతూ కల్లూరు రోడ్డు అధ్వానంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. కల్లూరు రోడ్‌లోని బట్టువారిపల్లి గ్రామం వద్ద, ఎస్పీడీసీఎల్ ఆఫీసు ముందర, ఎరుకల కాలనీ ఏరియాలో రోడ్డుపై రోడ్డు అద్వానంగా మారిందని పలువురు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుకుంటున్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు చిన్నేపల్లి విద్యార్థి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలోని చిన్నే పల్లి ఉర్దూ జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్కె మహమ్మద్ సయ్యద్ రాష్ట్ర స్థాయిలో జరగనున్న త్రోబాల్ పోటీలకు ఎంపి కైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు ముక్తార్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 14 స్థాయి త్రోబాల్ క్రీడలు ఆర్‌సి పురం నెత్తకుప్పం పాఠశాలలో ఈనెల 21 గురువారం జరిగిన జిల్లా స్థాయి త్రో బాల్ పోటీల్లో మహ మ్మద్ సయ్యద్ గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 28న పూతలపట్టు జెడ్పీ పాఠశాల ఆవరణంలో జరగను న్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పిడి భవాని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యా ర్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మరుగుదొడ్ల నిర్మాణ, వినియోగంపై ప్రజలను చైతన్య పరచాలని జిల్లా కోఆర్డినేటర్ శాంత అన్నారు. మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన పరిచేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులుతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం అవగాహనకు సంబంధించిన పోస్టర్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కేశవ పిల్లే, పంచాయతీ కార్యదర్శి లత, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ సుధాకర్, ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్, వెలుగు సీసీలు బాలు నాయక్, కొండారెడ్డి, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి భాస్కర్, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, గజేంద్ర, నాగరాజు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పాతగుంట పంచాయతీలో టీడీపీ నాయకలు పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. టీడీపీ మండల అధ్యక్షులు లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మోహన్ మురళి, చెంగలర్‌రాయులు రెడ్డి, మునిసింద్రారెడ్డి, చంద్రబాబురెడ్డి, సుధాకర్ రెడ్డి, రేణుకమ్మ, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి జాబ్‌కార్డుకి వంద రోజుల పని

- ఎంపీడీవో చంద్రమౌళి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి పంచాయతీలో జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పనులు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. కార్వేటినగరంలో శుక్రవారం జరిగిన గ్రామసభకు సర్పంచ్ ధనంజయ వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాబ్ కార్డు అర్హత ఉన్న వారందరికీ వందరోజుల పనులు కల్పించడం జరుగుతుందని, కూలీలకు పనులు కల్పించడం కోసమే ప్రభుత్వం ఉపాధి పనులు ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో పొలాలు, ఉద్యానవన పంటలు మొదలగు వాటికి అర్హత కలిగి ఉంటారని పేర్కొన్నారు. కూలీలందరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీవో జాహ్నవి, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



గ్రామసభలలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో చంద్రమౌళి


మద్యం షాపును తొలగించండి

- బొమ్మయ్యగారిపల్లి గ్రామస్తుల డిమాండ్



ప్రజాశక్తి-రొంపిచెర్ల: కాపురాలు ఉంటున్న ఇండ్ల మధ్య, మద్యం షాపు ఏంటని..? మద్యం షాపును ఇండ్ల మధ్య నుంచి తక్షణమే తొలగించాలని 103 నెంబర్ గల మద్యం షాపు ముందు బొమ్మయ్యగారిపల్లి గ్రామస్తులు శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బొమ్మయ్యగారిపల్లి గ్రామం పరిధిలోని సర్వర్‌పేటలో శుక్రవారం మద్యం షాపును టెండర్ దక్కించుకొన్న యజమాని నూతనంగా మద్యం షాపును ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానికులు ఇండ్లకు అత్యంత దగ్గరగా.. మద్యం షాపు ఏంటని..!? మద్యం షాపు నిర్వాహకులను నిలదీశారు. అనంతరం పులిచెర్ల ఎక్సైజ్ సిఐని కలిసి, సర్వర్‌పేటలో మద్యం షాపును తక్షణమే తొలగించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక సర్వరపేట ఏరియా కాపురస్తులు పాల్గొన్నారు.

బృందావన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో ఈనెల 17 నుంచి 21వరకు జరిగిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024-25 అండర్ -19 బాలుర బ్యాట్మింటన్ పోటీలలో బృందావన్ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి టి ప్రనవ్ సాయి ఇంటర్ విద్యార్థి రాజస్థాన్ ఆటగాడితో తలపడి తృతీయ బహుమతి సాధించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వాహకులు శైలజ కుమారి తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి, డైరెక్టర్ ప్రియ తేజ అభినందించారు.

కొనసాగుతున్న అపార్ కష్టాలు

- చంటి బిడ్డలతో ఆధార్ అప్డేట్ కోసం తల్లుల నిరీక్షణ
- రోజుకు 10 నుంచి 20వరకు అప్డేట్ చేస్తున్నామంటున్న సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వం అపార్‌లో పాఠశాల విద్యార్థుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసి అప్డేట్ చేయాలన్న ఆదేశాలతో మండలంలో గత వారం పది రోజులుగా సచివాలయాల వద్ద చిన్నారులు వారి తల్లిదండ్రులు చంటి బిడ్డలను ఎత్తుకొచ్చిన తల్లులతో నిరీక్షిస్తూ అప్డేట్ కోసం ఎదురు చూస్తున్నారు. మండలంలో సోమల ఆవులపల్లి నెల్లిమంద సచివాలయాలలో ఆధార్ అప్డేట్ సౌలభ్యం ఇదివరకు ఉండేది. అయితే ఆవులపల్లెలో ఆధార్ అప్డేట్ చేసే కంప్యూటర్ ఆపరేటర్ బదిలీపై వెళ్లడంతో సేవలు నిలిచిపోయాయి. మండల కేంద్రమైన సోమలలో ఆధార్ అప్డేట్ చేసే డిజిటల్ అసిస్టెంట్ సెలవుపై వెళ్లడంతో ఇక్కడ కూడా అప్డేట్ చేసేవారు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలానికి అంతా కలిపి నెల్లిమంద సచివాలయంలో ఆధార్ సవరణలు అప్డేట్ చేస్తూ ఉండడంతో మండలం మొత్తం అప్డేట్ చేసుకునేవారు. నెల్లిమంద సచివాలయానికి చేరుకుని రోజంతా వేచి ఉండి సచివాలయ సిబ్బంది ఇచ్చే టోకెన్ల పద్ధతిలో తమ వంతు వచ్చినప్పుడు వెళ్లి అప్డేట్ చేసుకుంటూ వస్తున్నారు. దీంతో రోజుకు అంతా కలిపి 20 నుంచి 25మందికి మాత్రం సేవలు అందించే పరిస్థితి ఉందని పంచాయతీ డిజిటల్ అసిస్టెంట్ రాజేష్ అన్నారు. పాఠశాల రికార్డుల ప్రకారం ఆధార్లో వివరాలు పొందుపరచడం సక్రమంగా ఉన్నాయా లేవా అన్న తర్వాత వాటిని అప్డేట్ చేయడం చేయాల్సి వస్తుందని, దీని ద్వారా ఆలస్యం అవుతోందంటున్నారు. కొంతమంది పాఠశాల రికార్డులలో మరోకలా ఉంటూ ఉండటంతో వారు మళ్లీ వెళ్లి పాఠశాలలో సరిచేసుకుని రావాల్సి వస్తోందని, సర్వర్ బాగా ఉంటే వివరాలు ఆధారంలో పొందుపరచడం అప్లోడ్ చేయడం తొందరగా జరుగుతుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఏది ఏమైనా అటు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చిన్నారులకు అపార్ కష్టాలు ఎప్పుడు తీరుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.



చంటి బిడ్డలతో వచ్చిన తల్లులు



ఆధార్ అప్డేట్ కోసం వేచి ఉన్న ప్రజలు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసులు నాయుడు



అధికారులను నిలదీస్తున్న రైతులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పాడి పరిశ్రమను జీవనాధారంగా చేసుకున్న పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రోత్సాహకాలను రాయితీలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సోమల పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసులు నాయుడు కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో మినీ గోకులాల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మినీ గోకులాలకు 50మందికి పైగా రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటికి ఒక మినీ గోకులం పూర్తయిందని మిగిలిన వారు ఈ నెలాఖరులోపు మినీ గోకులాలను పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలని అన్నారు. ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా మినీ గోకులాల నిర్మాణం చేపట్టడం రైతులు ముందుకు రావడం హర్షనీయమని అయితే నిర్దేశించిన నాణ్యతతో కొలతలతో మినీ గోకులాలను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా అధికారులు రైతులను ఈ నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశిస్తూ ఉండగానే పలువురు రైతులు లేచి తమకు గోకులాలు సాంక్షన్ అయినా కూడా ఇంతవరకు మార్కింగ్ ఇవ్వడం లేదని అడిగితే సరైన సమాధానాలు చెప్పడం లేదని మార్కింగ్ ఇస్తే వెంటనే నిర్మాణాలు ప్రారంభిస్తామని రైతులు గట్టిగా తేల్చి చెప్పారు. రైతుల సమస్యపై అధికారులు సోమవారం లోపు పరిష్కారం చేస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో ఏపీవో దినకర్ బాబు, పశు వైద్యాధికారిని చందన ప్రియ, పశు వైద్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ఘనంగా పరమహంస యోగానందలో వార్షిక క్రీడలు



ప్రజాశక్తి-శాంతిపురం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుంజార్లపల్లె సర్పంచ్ విజయ్ రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పరమహంస యోగానంద విద్యాలయ పాఠశాలలో జరిగిన వార్షిక క్రీడోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం అన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, స్థానిక నాయకులు మునిగౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి'



వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, మార్చి నాటికి పూర్తిస్థాయిలో పన్నులు, బకాయిలు వసూలు చేపట్టేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అనంతపురం, రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విశ్వనాథ్ నగరపాలక అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్లు, రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు, విద్యాసంస్థలు, లాడ్జిలు, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నులను వసూలు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా, పెద్దమొత్తంలో పన్ను బకాయిలు ఉన్నవారికి రెడ్ నోటీసు జారీ చేయాలని, ఖాళీ స్థలాలు, నీటి పన్నులు వసూళ్లు చేయాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి రానున్న 120రోజులు ఎంతో కీలకమని, ఇందుకోసం ప్రత్యేకంగా లక్ష్యాలను నిర్దేశించుకుని బృందాలుగా పనిచేయాలన్నారు. ఉదయం నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి పన్నుల వసూళ్లు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహ ప్రసాద్ పన్నుల వసూళ్లపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీడియో సమావేశంలోని అంశాలపై రెవెన్యూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. వార్డు స్థాయిలో పన్నుల వసూళ్లు పక్కాగా చేపట్టాలన్నారు. రోజువారి, వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఉమామహేశ్వర రెడ్డి, ఆర్ఐలు, డీడీలు, ఎఈలు పాల్గొన్నారు.

క్లోరినేషన్‌తో నీటి సరఫరా



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని దండికుప్పం పంచాయతీ చెందిన క్రిష్ణపల్లి గ్రామంలో తాగునీటి సరఫారాకు సంభంధించిన ఇన్‌లైన్ క్లోరినేషన్ పనులను ఎంపీడీవో పరిశీలించారు. మండలంలోని అన్ని ఓహెచ్ఎస్ఆర్, డైరెక్ట్ పంపింగ్ తాగునీటి స్కీంలకు సంబంధించి పరిశుభ్రమైన, నాణ్యమైన నీటిని సరఫరా చేసి, నీటి కాలుష్యాన్ని అరికట్టి ఎటువంటి రోగాలు ప్రబలకుండా శుభ్రమైన తాగునీటి బోర్లకు ఇన్ లైన్ క్లోరినేషన్ యూనిట్లు అమర్చుటకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. పనులు పూర్తి అయిన తరువాత ఇన్‌లైన్ క్లోరినేషన్ యూనిట్లను ప్రజల భాగస్వామితో సక్రమంగా నిర్వహించాలని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవినాయక్, సర్పంచ్ చక్రపాణి రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

'గోకులం షెడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి'

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండల పరిధిలో మంజూరైన 80 గోకుల షెడ్ల నిర్మాణాన్ని ఉపాధి హామీ సిబ్బంది సహకారంతో పాడి రైతులు షెడ్ల నిర్మాణాన్ని పూర్తిగా త్వరితగతిన పూర్తి చేయాలని ఎంజిఎన్ఆర్ఈజీఏ ఏపీ డి శ్రీనివాసులు అన్నారు. రొంపిచర్ల మండల కార్యాలయంలో శుక్రవారం గోకుల షెడ్ల నిర్మాణం పై అధికారులు, పశు వైద్య శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన 80 గోకుల షెడ్ల నిర్మాణం పూర్తి చేసే కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి శ్రీనివాసులు, సదుం ఏపీ ఓ శ్రీనివాసులు, పశు వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురంలో దొంగల హల్‌చల్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురంలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. దొంగల భయం స్థానికులకు ఆందోళన గురిచేస్తోంది. మండలంలోని విపురం గ్రామపంచాయతీ ఒడ్డుపల్లి గ్రామంలో ఓ ఇంట్లో గురువారం అర్ధరాత్రి సుమారు 1:30గంటల ప్రాంతంలో ఇంటి తలుపులు పగలగొట్టడంతో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పెద్దగా కేకలు వేశారు. అక్కడి నుంచి దుండగులు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. అదే సమయంలోనే తయ్యూరు పాయకట్టు గంగమ్మ గుడి గ్రామంలో వెలసిన శ్రీఆరిమాని గంగమ్మ గుడిలో పెద్ద హుండీని గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లి గుడి పక్కనే ఉన్న పొలంలోకి పగలగొట్టి డబ్బులను తీసుకుని పొలంలో హుండీ వదిలేసి వెళ్లారని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ పురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.